క్లుప్తంగా

మావుళ్లమ్మను దర్శించుకున్న సురేఖ



శ్రీమావుళ్లమ్మ సన్నిధిలో చిరంజీవి సతీమణి సురేఖ

భీమవరం(ప్రకాశం చౌక్): మావుళ్లమ్మ అమ్మవారిని మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి సతీమణి సురేఖ కుమార్తెతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో హనుమాన్ చాలీసా

కాళ్ల: ధర్మప్రచారంలో భాగంగా కాళ్లకూరు గ్రామంలో వేంచేసియున్న స్వయంభూ: శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 108 సార్లు హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం నిర్వహించారు. భుజబలపట్నం శివరామకృష్ణ భజన సమాజం వారిచే నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. ఈవో ఎం.అరుణ్ కుమార్, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 12 వార్డులో రూ 1.30 కోట్ల నిధులతో నిర్మించిన వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ క్లినిక్ భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు- నేడు ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. అందులో భాగంగా పట్టణంలో మూడు చొట్లు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించామన్నారు. 12 వార్డులో నిర్మించిన అర్బన్ పీహెచ్‌సీ నూతన భవనం ద్వారా పట్టణంలోని 11 నుంచి 18 వార్డుల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ఆస్పత్రిలో ఉచితంగా ఓపి సేవలు, 172 రకాల మందులు, గర్భిణీ స్త్రీలకు సంబంధించి ఐరన్, కాల్షియం టాబ్లెట్స్, టీటీ, హిమోగ్లోబిన్ వైద్య సేవలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. మలేరియా పరీక్ష, డెంగ్యూ పరీక్ష, లివర్, కిడ్నీ పరీక్షలు ,యూరిన్ పరీక్షలతో తదితర 63 రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. వైద్యం కోసం ఏ కుటుంబ రోడ్డున పడకుండా, వై వ్యాధికైనా వారి కయ్యే ఖర్చంతా ప్రభుత్వమే భరించేలా ఆరోగ్యశ్రీ పథకంలో ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.5లక్షలుగా ఉన్న పరిమితిని రూ.25లక్షలకు పెంచారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయంపై లబ్దిదారులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డి.మహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, ఎంతు త్రినాధరావు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు తోట భోగయ్య, పెన్మాడ శ్రీను, చెల్ల బోయిన సూర్యప్రకాష్, యర్రంశెట్టి కొండ, కట్రెడ్డి వేంకటేశ్వరావు, కొండేటి సుధాకర్, దాయం ప్రకాష్, తాటిపాక ఉదయ్, చింతాడ శ్రీనివాస్, పోతుల యేసు, పోతుల శేఖర్, కాట్రగడ్డ దీనజయాకర్, తణుకుల గాంధీ, తాతబాయ్, సంబలాదివి షకీరా, సుబ్బు, వర్మ, పీహెచ్‌సీ వైద్యులు పాల్గొన్నారు.



భీమవరం 12వ వార్డులో పీహెచ్‌సీ భవనం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

మోడరన్ ఫిష్ మార్కెట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్

పట్టణంలోని బుధవారం మార్కెట్‌లో ప్రభుత్వ నిధులు రూ 1.95 కోట్ల నిధులతో నిర్మించిన మోడరన్ ఫిష్ మార్కెట్‌ను శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ, వానలో వ్యాపారాలు ఇబ్బందులు పడకుండా, మార్కెట్‌ను శుభ్రంగా ఉండేలా, అన్ని సౌకార్యలతో మోడరన్ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మార్కెట్‌ను వ్యాపారస్తులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్, ముత్యాల రామరావు, విస్సు, వర్మ, తిరమాని శ్రీను, మట్టా ఏసు, జన్ను రాము, ఎండీ అహ్మద్, పైపూరి సూరిబాబు, శ్రీశైలపు నాగబాబు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

శృంగవృక్షంలో సీఆర్పీఎఫ్ బలగాల కవాతు



ఎన్నికల నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాలు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

పాలకోడేరు: శృంగవృక్షంలో శనివారం సీఆర్పీఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కవాతు నిర్వహించారు. రాబోయే ఎన్నికల సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, ఓటర్లను బెదిరించినా, భయ భ్రాంతులకు గురి చేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిస్తూ ఈ కవాతు నిర్వహించారు.

భర్త కనిపించడం లేదని ఫిర్యాదు

పాలకోడేరు: భర్త అదృశ్యంపై ఓ వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు. వివరాల ప్రకారం విస్సాకోడేరుకు చెందిన అంగర పద్మకు పదేళ్ల క్రితం వెంకట నాగరాజుతో వివాహమైంది. వారికి ఒక బాబు, పాప ఉన్నారు. మందుల షాపులో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్న నాగరాజు ఈ నెల 5వ తేదీన ఉదయం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఇప్పటివరకు ఆచూకీ లభ్యం కాకపోవడంతో అతని భార్య పద్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

జూదరుల అరెస్ట్

ఆకివీడు: స్థానిక ఆనాల చెరువు గట్టు వద్ద శనివారం పేకాడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై బి.నాగబాబు చెప్పారు. ఈ దాడిలో నిందితుల నుంచి రూ.2100, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

రేషన్ బియ్యం సీజ్

ఆకివీడు: మండలంలోని దుంపగడప చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన తనిఖీల్లో 640 కేజీల రేషన్ బియ్యంను డిప్యూటీ తహసీల్దార్‌తో కలిసి పట్టుకున్నట్లు ఎస్సై బి.నాగబాబు శనివారం చెప్పారు. ఏపీ 05 టీబీ 9757 ఆటోలో తరలిస్తుండగా రేషన్ బియ్యం పట్టుకుని, కేసు నమోదు చేశామన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ఆకివీడు: మండలంలోని కుప్పనపూడి గ్రామానికి చెందిన నేలపల్లి జ్యోతిబాబు (31) ఈ నెల 7వ తేదీ నుంచి కన్పించడంలేదని అతని తల్లి పాములమ్మ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. జ్యోతిబాబు మానసిక స్థితి బాగోలేదని, అతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారని పాములమ్మ ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ దివాకర్ చెప్పారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఉండి: పురుగులమందు తాగి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలివి. పాందువ్వకు చెందిన నవుడూరి ఆంజనేయులు (33) గ్రామంలోని ఓ రైతు చెరువుపై కూలీగా పనిచేస్తున్నాడు. అతడు పూర్తిగా మద్యానికి బానిస కావడంతో బంధువులు, కుటుంబీకులు అతడికి పలుమార్లు హితవు చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 7వ తేదీన మద్యం తాగి ఇంటికి వచ్చిన ఆంజనేయులను భార్య మందలించింది. దీంతో అక్కడినుంచి వెళ్లిపోయి పురుగుమందు తాగాడు. వెంటనే అతనిని భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆంజనేయులు శనివారం మృతి చెందాడని పోలీసులు తెలిపారు.

క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలి

ఆకివీడు: క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ క్రిస్టియన్ ప్రొటెక్షన్ అసోసియేషన్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. క్రిస్టియన్‌లను బీసీ–సీగా గుర్తించాలని, స్వతంత్ర చర్చి పాస్టర్లకు క్రిస్టియన్‌లుగా గుర్తింపునివ్వాలని, క్రైస్తవులపై దాడులకు పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు ఇష్మాయేలు, జిల్లా అధ్యక్షుడు టీ.పాల్, మండల అధ్యక్షుడు పురుషోత్తం కోరారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన

భీమవరం: జిల్లా స్థాయి పోలీస్ స్పందన కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్లు పోలీస్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. స్పందనలో జిల్లా ఎస్పీ అజిత అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

జగన్‌ను గెలిపించి రుణం తీర్చుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



ఆసరా, చేయూత సదస్సుకు హాజరైన మహిళలు

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఆకివీడు: గత ఐదేళ్లలో సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 120 సార్లు బటన్ నొక్కారని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు సార్లు బటన్ నొక్కి జగన్ రుణం తీర్చుకోవాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు విజ్ఞప్తి చేశారు. మండలంలోని సిద్దాపురం, చినమిల్లిపాడు, కాళింగగూడెం, రాజులపేట గ్రామాలకు చెందిన వైఎస్సార్ ఆసరా, చేయూత లబ్ధిదారుల సదస్సు శనివారం నందమిల్లిపాడులోని రామరాజు వేర్‌హౌసింగ్ గోడౌన్‌లో జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీవీఎల్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు పోటీ చేసే అర్హత లేకపోవడంతో పొత్తుల్లో మునిగి తేలుతున్నాయని విమర్శించారు. అన్ని పార్టీలు ఒక్కటైనా వచ్చే ఎన్నికల్లో సింహం సింగిల్‌గానే వస్తున్నట్లు జగన్ సింగిల్‌గానే వస్తాడన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. మళ్లీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భీమవరం అసెంబ్లీ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), మహిళా సమాఖ్య రాష్ట్ర డైరెక్టర్ పళ్లెం అరుణ కుమారి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్‌బీబీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, జేసీఎస్ మండల కన్వీనర్ పుప్పాల పండు, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అంబటి రమేష్, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు గాలి సామ్రాజ్యం, సర్పంచ్ చిగురుపాటి చిట్టిబాబు, ఉప సర్పంచ్ ఇందుకూరి నారాయణరాజు, జంపన సత్యనారాయణరాజు, కిల్లి రామకృష్ణ, డైరెక్టర్ తంగి పుష్కరరావు, రఘుప్రసాద్, అన్నపూర్ణ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

వీరవాసరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అండలూరు ఎంపీటీసీ బొల్లంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. అండలూరు గ్రామంలో జగనన్న లేఔట్‌ను శనివారం ప్రత్యేకంగా సందర్శించి మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగనన్న పరిపాలన చేస్తున్నారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క పట్టా కూడా ఇచ్చిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పై అవాకులు, చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వై జగన్‌మోహన్‌రెడ్డిని, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌లను గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాత గొలుసు భోగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు తోటే చిట్టిబాబు, సొసైటీ డైరెక్టర్ చవాకుల రాజేష్, విద్యా కమిటీ చైర్మన్ పాత గొలుసు నాగార్జున, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అండలూరు లేఅవుట్‌లో మాట్లాడుతున్న బొల్లంపల్లి శ్రీనివాసరావు

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

భీమవరం అర్బన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదేళ్లల్లో ప్రజా సమస్యలపై అధిక ప్రాధాన్యం ఇచ్చామని రాష్ట్ర ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ అన్నారు. భీమవరం మండలంలోని గూట్లపాడు గ్రామంలో గడప గడపకు సంక్షేమం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పర్తి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి రూ. 50 వేలు నుంచి 10 లక్షలు వరకు లబ్ధి చేకూర్చారన్నారు. అంతేకాకుండా సర్కారు పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల కంటే ధీటుగా అభివృద్ధి చేశారన్నారు. మనమంతా రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజకర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒడుగు ముత్యాలరావు, జవ్వాది గణేష్, కొప్పినీడి రత్తయ్య, బస్వాని వెంకటరమణ, కొప్పర్తి రంగారావు, సంధి డేనియేలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



గూట్లపాడులో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని, ఉగాది పురస్కారాల దరఖాస్తులు చేసుకోవాలని కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు. ఉగాది కవితలు, రచనల పోటీలు నిర్వహిస్తున్నామని, మార్చి 27 తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. హౌసింగ్ బోర్డు కాలనీలో శనివారం ఉగాది వేడుకలపై సమావేశం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు కంతెటి వెంకటరాజు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో సేవాతత్పరులు, రచయితలు దీనికి అర్హులని, 2 పేజీలకు మించకుండా కవితలు బయోడేటాతో నరసయ్య అగ్రహారంలోని రంగసాయి నివాసంలో అందజేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులకు ఉగాది పురస్కారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అరసవల్లి సుబ్రమణ్యం, కడలి వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, శ్రీనివాస్ చార్యులు పాల్గొన్నారు.

14న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

భీమవరం: ఈనెల 14న ఢీల్లీ రాంలీల మైదానంలో కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో మోదీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు వ్యవసాయ కార్మిక కౌలు రైతు సీఐటీయు నాయకులు పిలుపునిచ్చారు. మార్చి 14న చలో ఢిల్లీ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో నాలుగు ప్రచార యాత్రలు ద్వారా ఈ నెల 11వ తేదీన ప్రచారం చేయాలని నిర్ణయించారు.

వాండ్రంలో ఇళ్ల పట్టాల పంపిణీ

ఉండి: నిరుపేదల సొంతింటి కల నెరవేర్చి వారి జీవితాల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని వాండ్రం సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ అన్నారు. శనివారం గ్రామంలో రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లక్షలాది రూపాయల విలువైన ఇంటి స్థలం మంజూరు చేయడమే కాకుండా ఇల్లు కట్టుకునేందుకు రుణం అందించి సీఎం వైఎస్ జగన్ పేదలపాలిట దైవంగా నిలిచారని కొనియాడారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో అందరూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముదుండి ప్రేమాస్వరూప్ శ్యాం, కొనాల రాజేంద్రకుమార్, మాజీ సర్పంచ్ కోనాల యేసు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవీటీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



వాండ్రంలో ఇళ్ల పట్టాలు అందజేస్తున్న సర్పంచ్

ఘనంగా భీమేశ్వరస్వామి రథోత్సవం


భీమవరం(ప్రకాశంచౌక్): భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం స్వామి వారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారి రథాన్ని ప్రత్యేక అలంకరణ నిర్వహించి స్వామి వారి ఉత్సవ మూర్తులను రథంపై ఉంచి పట్టణ పురవీధుల్లో కనుల పండగగా రథోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి రథోత్సవాన్ని తిలకించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



భీమేశ్వరస్వామి రథోత్సవం

పీవీఎల్ పరామర్శ

ఆకివీడు: పెద కాపవరం గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు కట్రెడ్డి సుధాకర్ మాతృమూర్తి అనసూయ ఇటీవల మృతి చెందారు. శనివారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు సుధాకర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, సర్పంచ్ ఊసల బేబీ స్నేతు, పాతపాటి శ్రీనివాసరాజు, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కఠారి రామకృష్ణ(రాము), అన్నెపు ఆంజనేయులు పాల్గొన్నారు.



కట్రెడ్డి అనసూయకు నివాళులర్పిస్తున్న పీవీఎల్